# కంటోన్మెంట్ నియోజకవర్గం

**ప్రజల మాట ప్రగతి బాట**

## ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దు

**ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌దే గెలుపు**

- బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన విభిన్న వర్గాల ప్రజలు
- ప్రజలంతా కారువైపే
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత



కార్ఖానాలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశమై చర్చిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, ఎన్నికల ఇన్‌చార్జ్ ఎంఎన్ శ్రీనివాస్

కంటోన్మెంట్/బొల్లారం, నవంబర్ 14: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ గులాబీ పార్టీకే మద్దతు పలుకుతున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత అన్నారు. ఇతర పార్టీల మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రోజుకో పార్టీ, పూటకో మాట మాట్లాడే నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమంగా న్యాయమే విజయం సాధిస్తుందని... కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ మాత్రమే భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన పలు విభిన్న వర్గాల ప్రజలు కార్ఖానాలోని దివంగత ఎమ్మెల్యే సాయన్న నివాసానికి తరలివచ్చారు. లాస్య నందితను మర్యాదపూర్వకంగా కలుసుకొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బడుగు, బలహీనవర్గాలతో పాటు మైనార్టీలు, వృద్ధులు, మహిళలు.. ఇలా అన్నివర్గాల ప్రజలు ఆమెకు మద్దతు తెలపడంతో పాటు బీఆర్ఎస్ వెంటే ఉంటామంటూ నినదించారు. జై కేసీఆర్, జోహార్ సాయన్న నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత మాట్లాడుతూ పథకాల పార్టీ అయిన బీఆర్ఎస్ కావాలో లేక ప్రజల మధ్య వైషమ్యాలు రేపే ఇతర విపక్ష పార్టీలు కావాలో తేల్చుకోవాలన్నారు. ఈ ఆత్మీయ భేటీలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత పాటు పార్టీ నాయకురాలు నివేదిత, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలగిరిలో...

కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి విలేజ్ బస్తీలో వార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శత్రు,శ్రీవర్ధన్,శాంత మూర్తి, వీరమణి,కురుమయ్య,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గయ్య గార్డెన్ బస్తీలో ఓ కిరాణ దుకాణం యాజమానికి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్, కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ గజ్జెల నాగేష్

### ఎనిమిదో వార్డు బొల్లారం చింతల్ బజార్‌లో..

కంటోన్మెంట్ బొల్లారం,తిరుమలగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా ఎనిమిదో వార్డు బొల్లారం చింతల్ బజార్‌లో బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్,మార్కెట్ వైస్ చైర్మన్ వేణు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చింతల్ బజార్,టీఐటీ బ్లాక్,డౌటన్ బజార్ లో ఇంటింటికెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కేజీ రవి కుమార్,విక్టర్,మురళీ యాదవ్,ఈఆర్ బాల్ రాజు,ఎర్రోళ్ల గిరి,మిలిట్రీ రమేష్,శంకర్ సింగ్, సతీష్, ఎచ్ఎన్.శ్రీనివాస్,ప్రవీణ్,అజాం,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



బొల్లారంలో కిరాణా షాపు నిర్వాహకుడికి కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్



ఐదో వార్డు వాల్మీకినగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్, కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ గజ్జెల నాగేష్ తదితరులు



బొల్లారం చింతల్ బజార్ లో లాస్య నందితకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్,మార్కెట్ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి తదితరులు



తిరుమలగిరి విలేజ్ లో దివ్యాంగుడికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తూ..ఓటు అభ్యర్థిస్తున్న వార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్,బీఆర్ఎస్ నాయకులు



రెండో వార్డులో లాస్యనందితకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపడుతున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ తదితరులు



మోండా డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్ పుట్టిన రోజును పురస్కరించుకొని మంగళవారం బేగంపేటలోని ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసిన నర్సింహ కుటుంబ సభ్యులతో మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ నర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
– మారేడ్‌పల్లి, నవంబర్ 14



### ఘనంగా సదర్ వేడుకలు

ఎన్నో ఏళ్లుగా న్యూ బోయిన్‌పల్లిలోని ప్లే గ్రౌండ్ వద్ద సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి బోయిన్‌పల్లి యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదర్ వేడుకలను కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ సమీపంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. సదర్ ఉత్సవంలో వివిధ రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన దున్నపోతులను తీసుకవచ్చి అలంకరించి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం చైర్మన్ మల్లేష్ యాదవ్, అధ్యక్షుడు సంతోష్‌యాదవ్, వెంకటేశ్ యాదవ్, వెంకట్ యాదవ్, ఓం ప్రకాశ్, రాము యాదవ్, పుల్లయ్య, విష్ణు, బంగారు రామ్, బంటి యాదవ్, సీతాపండు, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. – కంటోన్మెంట్, నవంబర్ 14

### 'ఉపా చట్టాన్ని రద్దు చేయాలి'

హిమాయత్‌నగర్, నవంబర్ 14: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే ప్రజాస్వామ్య వాదులపై విధిస్తున్న ఉపా చట్టాన్ని రద్దు చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మంగళవారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పౌర హక్కుల సంఘం ఐదు దశాబ్దాలుగా ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజాస్వామిక విలువలను గౌరవించి చట్టబద్ధ పాలనకు కట్టుబడి ఉంటూ పౌర ప్రజా స్వామిక హక్కులను కాపాడటమే కర్తవ్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు విష్ణు వర్ధన్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

### 18 నుంచి 'కాశీనాథుడి వారి విశ్వనాథ భక్తి'

ఖైరతాబాద్, నవంబర్ 14 : ధర్మవర్ధిని, శాంతా వసంత ట్రస్ట్ సంయుక్తధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో సాయంత్రం 6 గంటలకు ' 'కాశీనాథుడి వారి విశ్వనాథ భక్తి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షణ్ముకచరణ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత దర్శకులు, కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన అలనాటి చిత్రాల్లో భక్తి రసపాటల్లోని విశేషాలను ప్రముఖ ప్రవచకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్ రావు తన ప్రవచనల ద్వారా వినిపిస్తారని చెప్పారు. ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నామని తెలిపారు.